బతుకమ్మ
29 అక్టోబర్ 2023

# లోపలి కమ్మల్లో..

## కవర్ స్టోరీ





| | |
|---|---|
| థ్యాంక్స్ టు ట్రాన్స్ సెంటర్! | 8 |
| మన ఇంట్లో... వెలిగే కోవెల! | 5 |
| నయా మాల్.. | 7 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |





11

# మా ఊరి చెరువు..
# ఊరంతటికీ ఆదెరువు

ఆత్మీయ అక్షరాలు



**ఊరు యాదికస్తే** చెరువు యాదికస్తది. చెరువు యాదికస్తే, చెరువు ఎనుక పొలం యాదికస్తది. అసలు ఊరంటేనే ఎవుసం. ఎవుసం అంటే అన్నం గిన్నె. చెరువొక బువ్వకుండ. చెరువు నిండితే సంబురం చెరువెనుక పొలం ఉన్నవాళ్లకే కాదు, ఊరందరికి సంబురమే. ఎందుకంటే చెర్ల నీళ్లుంటేనే శాదబాయిల్ల నీళ్లుంటయి. ఎవుసం బాయిల్ల నీళ్లు ఉబ్బుతయి. చెర్ల శాపలు, ఎండ్రికాయలు దొరుకుతయి. తెనుగోల్లకు పండుగ. ఊరూరికి చెర్లుంటయి. వాటిమీద కుంటలుంటయి. చెర్వుకుంటలు ఎవలు పొందిచ్చిండ్రో గని వాల్లకు దండం పెట్టాలె. కాని యాబై ఏండ్లుగా చెర్లను తెర్లు తెర్లు చేసిండ్రు. చెర్లకు నీళ్లిచ్చే కాలువల గడ్డి మొలిసింది. కట్టు కాలువలను కలుపుకొన్నరు. చెర్లను కూడా కబ్జా చేసుకున్నరు. కట్ట పల్గొట్టిండ్రు. తూములు నాశనం చేసిండ్రు. మత్తడి పల్గొట్టిండ్రు. చెర్లను చెర్ల కలిపిండ్రు. మన ఊర్లల్ల చెర్లు యాదికస్తే పాణం సలపరిచ్చినట్టు అయితది.

అసలు మనం ఈత నేర్సింది చెర్లల్లనేనాయె. బూరుగు మొద్దు లేకుంటె, పుంటికూర కట్టెలు నడుముకు కట్టుకొని చెర్ల దునికేది. మన సోపతిగాళ్లతో మెల్లగ దిగినం అనుకో, చెరువుల రోజుకింత దూరంపోయి ఈత నేర్చుకునేది. చెరువుకట్ట మీద ఇప్పటికీ అటు ఇటు తంగెల్లు, మోదుగు చెట్లు మస్తు కనపడుతయి. కండ్ల పండుగ అయితది. కట్టమీది నుంచి సూస్తే మీద మొగులు, కింద నీళ్లు, నట్ట నడుమ కొంగల గుంపు. ఇంకోదిక్కు సూస్తె కాకుల గుంపు కన్పిస్తది. చెర్లకు దిగి సూస్తే తాబేల్లు ఉరుకుడు. తూముకాడ నిలబడితే 'గుం'మనే సప్పుడు. దుంకిపోయినట్టి ఆ నీళ్లల్ల సూత్తే శాపపిల్లలు, ఎండ్రికాయలు, అటిటు సూస్తే బుడుబుంగలు కన్పిస్తయి. బుడుబుంగలు ఈడ మునుగుతే, అక్కడెక్కన్నో తేలుతయి. చెర్ల నీళ్లుంటెనే ఎవుసం చేసేటోల్ల మొకంల నవ్వు కన్పిస్తది. ఎవసాయదారుడు నవ్వుతేనే కూలి, కైకిలి చేసుకునేటోల్లు నవ్వుతరు. వడ్లోల్లు, కమ్మరోల్లు, మాల మాదిగోల్లు సుత ఎవుసం పచ్చగుంటేనే, అందరికి పచ్చదనం కమ్మదనం. అందరి మొకంల ఎలుగు కన్పిస్తది.

**కట్టమీది నుంచి సూస్తే మీద మొగులు, కింద నీళ్లు, నట్ట నడుమ కొంగల గుంపు. ఇంకోదిక్కు సూస్తె కాకుల గుంపు కన్పిస్తది. చెర్లకు దిగి సూస్తే తాబేల్లు ఉరుకుడు. తూముకాడ నిలబడితే 'గుం'మనే సప్పుడు. దుంకిపోయినట్టి ఆ నీళ్లల్ల సూత్తే శాపపిల్లలు, ఎండ్రికాయలు, అటిటు సూస్తే బుడుబుంగలు కన్పిస్తయి.**

**(అన్నవరం దేవేందర్ రచన 'ఊరి దస్తూరి' నుంచి)**

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**పోస్టు ద్వారా**
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com